
MVS
PUBLICATIONS
విప్లవం వర్ధిల్లాలి
మధుబాబు

# విప్లవం వర్ధిల్లాలి!

*(షాడో స్పై థ్రిల్లర్)*

రచన

# మధుబాబు

VIPLAVAM VARDHILLALI

by

MADHUBAABU

*ఇందులోని పాత్రలు, సన్నివేశాలు, సంఘటనలు, కేవలం కల్పితాలు.*

*ఎవ్వరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.*

## విప్లవం వర్ధిల్లాలి!

పదమూడు రాబందులు ఎండిపోయి మోడుగా మారిన చెట్టు మీద కూర్చుని వున్నాయి.

మరో పది పక్షులు ఆకాశంలో చక్కర్లు కొడుతున్నాయి.

దాహంతో ఎండిపోయిన పెదిమలను నాలుకతో తడుపుకుంటూ, వాటివంక అసహ్యంగా చూశాడు రతన్.

ఎప్పుడూ అంతే! చూపును ముందుగా పసిగట్టడంలో వాటికి గల శక్తి మరే

పక్షికీ లేదు.

తమ చావు కోసమే అవి ఎదురు చూస్తున్నాయన్న తలంపు మదిలో మెదలగానే, రతన్ కళ్ళు చెమ్మగిల్లాయి. గొంతులో ఏదో అడ్డం పడినట్లయింది.

"భయ్యా.... చావుకు భయపడుతున్నావా? మనవాళ్లు కొండల మీదినుంచి చూస్తుంటారని మర్చిపోకు. ప్రాణాలకు తెగించి విప్లవంలో చేరాం... ఆ ప్రాణాలు వదలటం కూడా అదే మాదిరిగానే వదులుదాం. మన వెనుక వారికి మార్గదర్శకులమౌదాం భయ్యా! ఆడవాళ్ళలా బెదిరి కన్నీరు చిందించకు. ఈ సైనికుల కళ్ళల్లో మనమీది అసహ్యభావాన్ని పెంపొందించకు"

రతన్ పక్కనే నిలబడిన అబ్బారీ మెల్లిగా అన్నాడు.

పెదవులు బిగించి తలవూపాడు రతన్. కళ్ళల్లో నిలిచిన నీరు చెంపలమీదికి జారకుండా రెప్పలు అల్లల్లార్చి ఆర్చుకున్నాడు.

మూడు నిలువుల ఎత్తున వున్నది వారు ఆనుకొని నిలబడిన గోడ. అక్కడక్కడా యిటుకలు వూడిపోవడం వల్ల పడిపోయేటట్లు కనిపిస్తున్నది.

మొత్తం పన్నెండుమంది వున్నారు వారు. సైనికులను ఎటాక్ చేయబోయి బంధించబడిన విప్లవకారులు.

కాకీరంగు యూనీఫాం వేసుకొని, బరువైన రైఫిల్స్ పట్టుకొని, శిలావిగ్రహాల్లా నిలబడివున్నారు పన్నెండు మంది సైనికులు. వారికీ విప్లవకారులకూ మధ్య పది అడుగుల దూరం వుందది.

సైనికుల వెనక నిలబడిన లెఫ్టినెంట్ చెమటలు పట్టిన మొఖాన్ని హేండ్ కర్చీఫ్‌తో తుడుచుకుంటూ అసహనంగా రిస్ట్‌వాచ్ వంక చూసుకుంటున్నాడు.

దూరంలో- శిథిల మవబోతున్న గోడకు, దానికి ఆనుకొని నిలబడిన

విప్లవకారులకు రెండు వందల గజాల దూరంలో, సుమారు వందమంది గ్రామీణులు బారులు తీర్చబడి వున్నారు. సమీప గ్రామాలనుంచి ఆ వింతను చూడడానికి సైనికులు బలవంతం చేయగా వచ్చినవారు.

"వారికోసమే తాము మరణించ బోతున్నది!" చెప్పలేని ఆవేదన రతన్ హృదయాన్ని పిండివేసింది - ఆ మాట అనుకోగానే.

"వారికోసమే - ఆ బక్కచిక్కిన పేద 'మదన్‌పురా' ప్రజలకోసమే తాము ప్రభుత్వాన్ని ఎదిరించింది. వారి జీవితాలలో నవోదయాన్ని తీసుకురావాలని ప్రయత్నించి, ఆ ప్రయత్నంలోనే తాము మరణించబోతున్నది. అయినా వారిలో చలనంరాదు. వస్తారు! కమాండర్ యిచ్చే వుపన్యాసాన్ని వింటారు. విప్లవకారుల్ని ఎలా చంపుతారో చూస్తారు!!! విప్లవకారులను అణచిన తరువాత ఏదో పొడిచేస్తాం అన్న ప్రభుత్వ వాగ్దానాలను గురించి కలలుకంటూ తిరిగి పోతారు. అది అంతే! వారి కలలు నిజంకావు. ప్రభుత్వ వాగ్దానాలు కార్యరూపం ధరించవు..."

లెఫ్టినెంట్ మరొక్కసారి తన వాచివంక చూసుకున్నాడు.

ఆకాశంలోకి చూశాడు రతన్. సూర్యుడు నడిమింటికి వచ్చాడు. అంటే పన్నెండు గంటలు కావస్తున్నదన్నమాట! పన్నెండు గంటలు!!

రతన్ శరీరం అప్రయత్నంగా కంపించింది.

"అబ్జారీ... అబ్జారీ..." అని పిలిచాడు.

తలతిప్పి చూశాడు అబ్జారీ.

"నాకు ఏడుపు వస్తున్నది అబ్జారీ- నా కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి."

గద్గదంగా అన్నాడు రతన్.

"వద్దు రతన్... ఏడవవద్దు. నీకోసం నువ్వు బాధపడవద్దు. అదుగో! మనల్ని చుస్తున్న ఆ పేద ప్రజానీకం కోసం విలపించు. మన రివల్యూషన్‌కోసం రోదించు. వీర మరణం పొందిన మన కామ్రేడ్స్ కోసం చింతించు. కాని నీ ప్రాణాలు పోతాయని మాత్రం ఏడవబోకు రతన్. నీ లాంటి వీరుడు చేయవలసిన పనికాదది" అంటూ దూరంలో మబ్బుల నంటుతున్నట్లున్న కొండలకేసి చూశాడు అబ్జారీ.

"అదుగో రతన్... ఆ కొండలమీద నిలబడి మనల్నే గమనిస్తున్నారు మనవాళ్ళు. వారిముందు అధైర్యాన్ని ప్రకటించి పిరికిపందవని పేరు తెచ్చుకోకు. వెధవ ప్రాణం యిప్పుడు కాకున్నా రేపయినా పోకతప్పదు. వీరకుమారుల్లా బ్రతికాం! అలాగే వీరమరణం పొందుదాం!"

కొండలమీదికి చూశాడు రతన్. నీరు నిండిన అతని కళ్ళకు నాట్యం చేస్తున్నట్లు కనిపించాయి ఆ పర్వతాలు.

ఎక్కడో జీప్ ఆగిన శబ్దం వినవచ్చింది.

"జనరల్... జనరల్ వస్తున్నాడు..." అన్న గుసగుసలు ఎక్కువైపోయాయి.

పది నిమిషాల తరువాత ఠీవిగా అడుగులు వేస్తూ వచ్చాడు జనరల్ రాబర్ట్.

"వెరీగుడ్... మరో పది పందులు దొరికాయన్నమాట, వెల్... యింకా ఆలస్యం దేనికి? గెట్ రెడీ... ఎయిమ్..." అని కమాండ్ చేశాడు లెఫ్టినెంట్ పక్కన నిలబడి.

---

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=64**